దీపావళి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

దీపావళి.. జీవితాల్లో వెలుగులు నింపాలి

● కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

దీపావళి వేడుకల్లో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

చిలుకూరు, నవంబర్ 1: దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం దీపావళి పండుగ సందర్భంగా చిలుకూరు మండలంలోని నారాయణపురం, జానకినగర్ గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి వెలుగులు నిండిన జీవనానికి నిజమైన దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. చీకటిని తొలగించి, విజ్ఞానపు వెలుగుల దీపావళి ప్రసాదించాలని కోరారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి కోసం, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయాలకు దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. పాడిపంటలతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం శీతల తండా సర్పంచ్ భర్త బాలాజీ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ మాజీ సభ్యుడు బట్టు శివాజీనాయక్, జడ్పీటీసీ కోఆప్షన్ మాజీ సభ్యుడు జానీమియా, మండల ప్రధానకార్యదర్శి అంబాల రాంబాబుగౌడ్, తాలూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, నందులాల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కృష్ణ, చైతన్య, వాసు,వెంకటేశ్వర్లు, బాలాజీ, యాదగిరి, శ్రీను, లింగరాజు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్‌బండ్

● రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

మినీ ట్యాంక్‌బండ్‌పై బోట్‌ను పరిశీలిస్తున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 1: సూర్యాపేట మినీ ట్యాంక్‌ండ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మినీ ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పర్యటించి, బోటింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడారు. ఖమ్మం, సిద్దిపేట తరహాలో మినీ ట్యాంక్‌బండ్ అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటక శాఖ నుంచి రూ 10 కోట్లు కేటాయించామని పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కంటైనర్ రెస్టారెంట్‌లు, సీసీ కెమెరాలు, ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూయిజ్ ఏసీ బోట్‌ను తీసుకొస్తామన్నారు. బర్త్‌డే పార్టీలకు కుటుంబంతో కలసి సరదాగా గడిపేందుకు ఏసీ క్రూయిజ్ బోట్ అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే ప్రముఖ కంపెనీల సహకారంతో అద్భుతమైన పార్క్ నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్ల గంగాభవాని, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, చొక్కయ్య, డాక్టర్ రామ్మూర్తి, ఫరూక్, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు చందుపట్ల విద్యార్థిని

చివ్వెంల,నవంబర్ 01: ఖోఖో అండర్-14(బాలికలు) రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని బండమీది చందుపట్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ధరావత్ సునీత (9వతరగతి) ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 నుంచి 5 వరకు కామారెడ్డిలో జరగనున్న పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. విద్యార్థిని సునీతను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీడీ నాగేశ్వర్‌రావు అభినందించారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము

దేవాదాయ - ధర్మాదాయ శాఖ

గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన

తేది: 25.10.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:8-11-2024 శుక్రవారం రోజున మ॥గం॥1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండరు కం-బహిరంగ వేలములు జరుపబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర.సం	వేలము వివరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	10,00,000-00	2000-00	NGB జాతీయ బ్రాంచ్‌లో నెల్లూటు నల్లగొండ ( ) బ్రాంచ్ నుండి అన్నవస్త్రాలు ఒ.ఒ. తీయవలెను.
2	లడ్డు, పులిహోర అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	2,00,000-00	1000-00	
3	గాజులు & కిరాణం మానిటర్ షాపు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	1,00,000-00	1000-00	
4	మిఠాయి అమ్ముకొను హక్కు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	50,000-00	500-00	
5	దేవస్థానము వద్ద ఫోటోలు తీయుటకు	తేది:1-01-2025 నుండి తేది:31-12-2025 వరకు	20,000-00	500-00	

నోటు: డిపాజిట్ డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు కార్యనిర్వహణాధికారి శ్రీ యల్లమ్మ దేవస్థానము, గ్రా॥ దర్వేశిపురం పేరు మీద తీయవలెను.

శ్రీమతి అన్నెపర్తి సులోచన, సహాయ కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ

గ్రామ పెద్దలు

జల్లేపల్లి జయరామయ్య, కార్యనిర్వహణాధికారి, సెల్:9951999438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 90000 10884, 9949609848

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

కుటుంబ సర్వే సమగ్రంగా చేపట్టాలి

ఈ నెల 6 నుంచి 18 వరకు ఇంటింటి

● జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మాట్లాడుతున్న తాసీల్దార్ లాలునాయక్

మెటీరియల్ అందజేస్తున్న తాసీల్దార్

సూర్యాపేట, నవంబర్ 1: ఇంటింటీ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణాకాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటీ సర్వే ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొన్ని ఇండ్లను సందర్శించి అతికించిన స్టిక్కర్లను పరిశీలించారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ఐ శ్రీదర్, గోపారపు రాజు, గౌసుద్దీన్ ఉన్నారు.

సూర్యాపేట టౌన్: సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లకు, అధికారులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బోళ్ళ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎన్యూమరేటర్ల శిక్షణ, మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ ఎండీ రుక్నోద్దీన్,ఎంఈఓశ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సర్వే సమగ్రంగా చేపట్టాలి : ఆర్డీఓ

కోదాడ రూరల్ : ఇంటింటీ కుల గణన సర్వే సమగ్రమంగా చేపట్టాలని ఆర్డీఓ సూర్యానారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దోరకుంటలో నిర్వహించిన ఇంటింటీ సర్వేలో ఆర్డీఓ పాల్గొని మాట్లాడారు. కుటుంబ సభ్యుల వివరాలు సమగ్రంగా సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ వజీద్‌అలీ, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిలుకూరు : సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని ఆరీఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం సర్వేలో భాగంగా బ్లాక్‌ల విభజన ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి ఎన్యూమరేటర్‌కు 150 నుంచి 175 ఇళ్ల సర్వే చేయనున్నట్లుగా తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుంచి ఇంటింటీ సర్వే చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీష్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, ఏఎస్ఓ అశోక్, గ్రామకార్యదర్శి షరీపుద్దీన్, అంగన్వాడీ టీచర్, కవిత పాల్గొన్నారు.

నడిగూడెం : సమగ్రసర్వేను పకడ్బందిగా నిర్వహించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆర్డీఓ పరిశీలించి మాట్లాడారు. ఎన్యూమరేటర్లు అన్ని వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీఓ ఇమామ్, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

తుంగతుర్తి : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ దయానందం అన్నారు. శుక్రవారం తుంగతుర్తి తాసీల్దార్ కార్యాలయంలో సర్వే మెటీరియల్ అందజేసి మాట్లాడారు. సర్వేలో 56 అంశాలు ఉంటాయని, కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ లాలూనాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని రైతువేదికలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేలో 56 అంశాలు ఉంటాయని కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. సర్వే వివరాలను 18 నుంచి 27వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నకిరెకంటి రవి, ఎపీఎం అజయ్‌నాయక్, ఎపీఓ సంజీవయ్య, ఆర్ఐ రంజిత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలకేంద్రంలోని మాలీపురంలో సమగ్ర కుటుంబ సర్వేను సోమవారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌రావు పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దారు హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, డిప్యూటీ తాసీల్దారు జాన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాలలో సమగ్ర కుటుంబ సర్వే ను శుక్రవారం నిర్వహించారు. ఎన్యూమరేట్లర్లు ఇళ్లను బ్లాక్‌లుగా గుర్తించి, డోర్‌లకు స్టికర్స్ అంటించారు. ఈనెల 3 నుంచి 6 వరకు ఇళ్లను బ్లాకులుగా విభజిస్తారు. ఇంటింటీ సమగ్ర సర్వే చేయనున్నట్లు తాసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు.

శివాలయంలో నేటి నుంచి కార్తీక పూజలు

మేళ్లచెర్వు, నవంబర్ 1: మేళ్లచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి కార్తీక మాస పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి, చైర్మన్ శంభిరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రతి సోమవారం రుద్రాభిషేకాలు, అన్న ప్రసాద వితరణ, ఈ నెల 15 న కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా తోరణం ఏర్పాటు చేయనున్నట్లు ఈఓ తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

రేపు మట్టపల్లిలో.. రజకుల సమావేశం

మఠంపల్లి,నవంబర్ 1: మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని రజక అన్నదాన సత్రం భవనంలో ఈనెల 3న ఆదివారం రజకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు రజకసత్రం కమిటీసభ్యులు తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే రజకులకు భోజన వసతి, పారిశుధ్యం, సత్రం అభివృద్ధి అంశాలపై చర్చినున్నట్లు తెలిపారు.

కార్తిక మాస పూజలు

హుజూర్‌నగర్, నవంబర్1 : హుజూర్‌నగర్ లో పట్టణంలోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు శనివారం ప్రారంభమైన్నట్లు ఈవో కొండా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దీపావళి వేడుకలు

చివ్వెంల, నవంబర్ 1: చివ్వెంల మండలంలో దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

భవన నిర్మాణాలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలి

తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

హుజూర్‌నగర్, నవంబర్ 1: భవన నిర్మాణాలకు ఉచిత ఇవ్వాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యలక సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పక్క రాష్ట్రం ఏపీ తరహాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేణు, వెంకన్న, ముస్తాఫా, రామకృష్ణ, సైదా, వెంకట్ నర్సు, రాముల , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గరిడేపలి : ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు వంగూరు ఉపేందర్ కోరారు.

పింఛన్ సాధించే వరకు పోరాటం

ఓటు నమోదులో పాల్గొన్న కొలిపాక వెంటస్వామి

సూర్యాపేట అర్బన్ నవంబర్ 1 : ఉపాధ్యాయుల,అధ్యాపకుల,ఆచార్యుల పింఛన్ సాధించే వరకు పోరాడుతానని వారి సమస్యల పరిస్కారంలో ముందుంటానని రిటైర్డ్ అసోసియోట్ ప్రొఫెసర్ కొలిపాక వెంకటస్వామి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన శాసనమండలి ఓటు నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరిలో జరగనున్న మండలి ఎన్నికలలో సహకరిస్తే వారి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.యాదయ్య, ప్రతాప్, నిరంజన్ రెడ్డి, నవీన్ కుమార్, రమేష్, లక్ష్మయ్య, లింగమూర్తి పాలొన్నారు.

పైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలిక మృతి

బాలిక ఉద్విజ్ఞ

సూర్యాపేటటౌన్, నవంబర్ 1: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలిక మృతి చెందగా తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తుంగతుర్తి మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మొడం యాకయ్య స్వర్ణలతల కుమార్తె మొడం ఉద్విజ్ఞ(8) తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా గురువారం పట్టణంలోని ప్రైవేట్ పిల్లల ఆసుపత్రికి తీసుకవచ్చారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించి చికిత్స అందించే క్రమంలో బాలిక మృతి చెందింది. బాలికకు వైద్యం అందించడంలో డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు , సరైన వైద్య సేవలు అందించకపోవడంతో మా బిడ్డ మృతి చెందినదని తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చివ్వెంల,నవంబర్ 01ః రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ శివారులో హైదరాబాద్-ఖమ్మం జాతీయ రహదారి-365 బీబీ పై శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్ పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి నాగరాజు(26)ప్రైవేటు ఉద్యోగి దీపావళి పండుగ రోజు అత్తగారింటికి(బండమీది చందుపట్ల) వెళ్లి తిరుగు ప్రయాణంలో వట్టిఖమ్మంపహాడ్ గ్రామశివారులోని సర్వీస్ రోడ్డులో ధాన్యం రాశిని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి 8 నెలల క్రితమే వివాహమైనట్లు తెలిపారు. మృతుడి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు ఎస్సై కనకరత్నం ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

నూతనకల్, నవంబర్ 1 : రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కాసోజు శంకర్‌చారి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆయన శంకర్‌చారి సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించి, క్వింటాకు రూ, 300 కమీషన్ పెంచాలన్నారు. రూ.10 లక్షల బీమా అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల వాటా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ముప్పాని మమత, తొట్ల రజిత, బోర వెంకన్న. మారగాని మారయ్య, అశోక్, బుచ్చిమల్లు క్రిష్ణారెడ్డి, భద్రాచలం తదితరులు ఉన్నారు.

మిల్లుల మురుగునీటితో దుర్గంధం

కోదాడ రూరల్, నవంబర్01: పట్టణ పరిధిలోని తమ్మర శివారులో పలు ఫార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి వృథా మురుగు నీరంతా మిల్లు చుట్టూ, చేరడంతోపాటు, కోదాడ-ఖమ్మం ప్రధానరహదారిపైకి చేరింది. దీంతో రోడ్డుపై వాహన దారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. వృథా నీటితో మురికిమయంగా మారి తీవ్ర దుర్గంధం వస్తుండటంతో సమీపంలోని చిరు వ్యాపారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. పలు రకాల వ్యాధులకు గురవుతున్నారు. రోడ్డుపై ప్రవాహిస్తున్న నీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగునీటిని రోడ్డుపైకి రాకుండా, మిల్లుల్లో నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేసి, స్థానికులు ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా

● జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు

ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 1 : కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా ఉంటుందని, దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని జిల్లా ప్రధానకార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ధర్మభిక్షం భవన్‌లో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరావు జెండ ఆవిష్కరించి మాట్లాడారు. 1920 అక్టోబర్ 31 లో ముంబైలో భారత జాతీయ ఉద్యమ నాయకుడైన లాలాలజపతిరాయ్ అధ్యక్షతన ఏఐటీయూసీ ఏర్పడిందన్నారు. ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్‌కుమార్, గాలి కృష్ణ, మహిళా సంఘం నాయకులు దంతాల పద్మరేఖ, దీకొండ శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

తుంగతుర్తి : పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని జిల్లా కార్యనిర్వహాక కార్యదర్శి గుగులోతు రాజారాం నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్ అన్నారు. గురువారం పొరసరఫరాల గోదాం వద్ద ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హమాలీ యూనియన్ అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు కోట రామస్వామి, మల్లెపాక వెంకన్న, జలేందర్, అవిలయ్య, సుధాకర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: వందేళ్లుగా కార్మిక సంక్షేమానికి, అనేక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీకి దక్కుతుందని సంఘ కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సంఘం 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్కే లతీఫ్, కొండల్ ఎస్కే జానీ, వెంకటేష్, తిరపయ్య, నాగరాజు, సత్యనారాయణ, వీరభద్రాచారి, నరసింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం

పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 1 : సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశంలో ఐకమత్యాన్ని, దేశ సమగ్రతను కాపాడుతామని ఏఎస్పీలు నాగేశ్వర్‌రావు, జనార్ధన్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరసింహచారి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, నారాయణరాజు, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేకర్ పాల్గొన్నారు.

3న కోదాడలో సదర్ సమ్మేళనం

సదర్ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సదర్ కమిటీ సభ్యులు

గరిడేపల్లి,నవంబర్ 1 : నవంబర్ 3న కోదాడలో జరిగే సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ సదర్ కమిటీ అధ్యక్షుడు జక్కుల నరేందర్‌యాదవ్ కోరారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గంగమ్మ గుడిలో సదర్ సమ్మేళనం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కోడి ఉపేందర్‌యాదవ్, ప్రధానకార్యదర్శి జడ అంజియాదవ్, ఉపాధ్యాయులు గొట్టె నాగరాజుయాదవ్, గరిడేపల్లి ఇంచార్జి అనిల్‌యాదవ్, యాదవులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో వేధిస్తున్న అజ్ఞాత వ్యక్తి..

కోదాడ, నవంబరు 1: కోదాడ, హుజూర్‌నగర